# 24 గంటలు కరెంట్ ఇచ్చేది కేసీఆరే..





మాట్లాడుతున్న ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్, హరిప్రియకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, ఇల్లెందు రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఊకే అబ్బయ్య

## ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

గార్ల, నవంబర్ 17: రాష్ట్రంలో 24 గంటలు కరెంట్ ఇచ్చేది సీఎం కేసీఆర్ అని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. శుక్రవారం గార్ల మండలంలోని మద్దివంచ, రాంపురం, మర్రిగూడెం, బుద్దారం గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు తో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో హరిప్రియకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ దేశంలో అధిక మొత్తంలో వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ 50 ఏళ్లు పాలించిన ఉమ్మడి సమైక్య రాష్ట్రంలో రూ. 200 మాత్రమే పింఛన్ అందించినట్లు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ చేతులు ఎత్తేసిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాంపురం వాసుల చిరకాల కోరిక రాంపురం చెక్ డ్యాంపై రూ. 15 కోట్ల హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేసి శంకుస్థాపన చేశామన్నారు. ఎన్నికల తర్వాత బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహన్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పానుగంటి రాధాకృష్ణ, మండల కో అప్షన్ సభ్యుడు ఖదీర్‌బాబా, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోట కొండల్‌రావు, పల్లెబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందు: ఓటు అభ్యర్థిస్తున్న మడతా వెంకట్‌గౌడ్

### హరిప్రియ గెలుపు..అభివృద్ధికి మలుపు
### - మడతా వెంకట్‌గౌడ్

ఇల్లెందు, నవంబర్ 17: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ గెలుపు అభివృద్ధికి మలుపు అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడతా వెంకట్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలో 4, 5, 6, 11వ వార్డుల్లో హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నడూ జరుగని అభివృద్ధి జరిగిందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చిన హరిప్రియను మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను మరోసారి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైస్ చైర్మన్ జానీపాషా, కౌన్సిలర్లు ఆజాం, శారద, నాయకులు ఎంటెక్ మహేందర్, రవిశంకర్, కమల్ కుమార్‌కోరి, గుండమల్ల సతీశ్, రమేశ్, మల్లేశ్, మునాఫ్, రాజశేఖర్, సమ్మయ్య, ప్రవీణ్, విక్కి, గడ్డి శ్రీను, రాజు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### - మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య

ఇల్లెందు రూరల్, నవంబర్ 17: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సుదిమళ్ల గ్రామ పంచాయతీ హనుమంతులపాడు గ్రామంలో ఊకే అబ్బయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అబ్బయ్య మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గంలో హరిప్రియ ఎంతో కృషి, పట్టుదలతో అభివృద్ధి చేశారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరికి చేరుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారు ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాన్నారు. బీఆర్ఎస్ గెలుపు నియోజకవర్గంలో ఖాయమైందన్నారు. ప్రలోభాలు, మద్యం, డబ్బుతో ప్రజలను మభ్యపెట్టేందుకు పలు పార్టీల నాయకులు వస్తున్నారని ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు అనే ఆయుధంతో అభివృద్ధిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇర్పా కాంతారావు, కుంజ సుగుణయ్య, చీమ రవి, జక్కుల కృష్ణ, వజ్జా లక్ష్మీనర్సు, నాగారపు రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 17: బానోత్ హరిప్రియానాయక్‌ను గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని పెట్రాంచెలకలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో, గోలీయతండా గ్రామ పంచాయితీ పరిధిలో నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






ఇల్లెందు: బట్టలు ఇస్త్రీ చేస్తున్న వెంకట్‌గౌడ్, టేకులపల్లి: గోలియతండా, పెట్రాంచెలకలో ప్రచారం చేస్తున్న నాయకులు, ఇల్లెందు రూరల్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



టేకులపల్లి కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న సీఈవో ప్రేమచారి,సిబ్బంది

టేకులపల్లి, నవంబర్ 17: బేతంపూడి సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీఈవో ప్రేమచారి అన్నారు. శుక్రవారం టేకులపల్లి మార్కెట్ యార్డులో ఆయన మాట్లాడుతూ టేకులపల్లి లోని మార్కెట్ యార్డు, బొమ్మనపల్లి, సంపత్‌నగర్, బోడు గ్రామాల్లో బేతంపూడి సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వరి కామన్ గ్రేడ్ రూ.2,183,ఏ గ్రేడ్ రూ.2,203కు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది వెంకటేశ్వర్లు, హీరాలాల్, రైతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

టేకులపల్లి, నవంబర్ 17: మండల వ్యాప్తంగా శుక్రవారం నాగుల చవితిని భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని టేకులపల్లి, బేతంపూడి, శాంతినగర్, కోయగూడెం, సంపత్‌నగర్, బోడు, బొమ్మనపల్లి గ్రామాల్లో పుట్టలో మహిళలు పాలు పోసి పూజలు చేశారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్టు

టేకులపల్లి, నవంబర్ 17: ముగ్గురు పేకాట ఆడుతూ పట్టుబడిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకున్నది. టేకులపల్లి ఎస్సై గన్‌రెడ్డి రమణా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోల్యాతండ గ్రామపంచాయతీ బ్యాంక్ కాలనీ తండాలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ నర్సింహారావు, రమణ పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతూ ముగ్గురిని అదుపులోకి తీసుకుని రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం, రూ. 1,040 స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రేపు ఇల్లెందులో కేటీఆర్ పర్యటన

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్

టేకులపల్లి, నవంబర్ 17: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఇల్లెందులో పర్యటిస్తారని, ఆ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం10గంటలకు పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ ఆధ్వర్యంలో జరిగే ఎన్నికల ప్రచార ర్యాలీ కేటీఆర్ పాల్గొంటారన్నారు. తొలుత మండలంలోని ఆయా గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, కారుగుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఇల్లెందు సింగరేణి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు రంగనాథ్, మండల కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, దళపతి శ్రీనివాసరాజు, లక్కినేని శ్యామ్‌బాబు, బర్మవత్ శివకృష్ణ, మౌలన, పూజరి వెంకట్, రవికుమార్, జాటోత్ నరేశ్, కుమ్మరి కిరణ్, ఆమ్మెడ రేణుక, జబ్బ విజయలక్ష్మి, రాజా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దిండిగాల రాజేందర్

# పోలింగ్ బూత్‌లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

ఇల్లెందు రూరల్, నవంబర్ 17: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను జనరల్ అబ్జర్వర్ హరికిశోర్ శుక్రవారం సందర్శించారు. మండలంలోని 24 ఫిట్ ఏరియా, విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్, ప్రైమరీ స్కూల్, జిల్లా ఉన్నత పాఠశాలల్లో ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను సందర్శించారు. నాలుగు పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, విద్యుత్, ఫర్నీచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఎన్ని ఓట్లు ఉన్నాయి, స్త్రీలు, పురుషులు ఎంత మంది ఉన్నారన్న విషయాన్ని తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో బాలరాజు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, సెక్టార్ అధికారి చిరంజీవి, ప్రోటోకాల్ ఇన్‌చార్జి అంకుషావలి, పంచాయతీ కార్యదర్శులు సంజీవ సుస్మిత, గుంటి తిరుపతిరావు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్ పరిసరాలను పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ హరికిశోర్, అధికారులు